18 సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 17 జనవరి 2025
పేజీలు : 9

## కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డికి నివాళులర్పించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(జనవరి 16)ః మాజీ కేంద్రమంత్రి, బెస్ట్ పార్ల మెంటేరియన్ అవార్డు గ్రహీతకీ. శే ఎస్. జైపాల్ రెడ్డి 83వ జయంతి సందర్భంగా గురు వారం పీవీఎన్ ఆర్ మార్గ్ లోని స్పూర్తి స్థల్ వద్ద గల జైపాల్ రెడ్డి సమాదికి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పూలమాలతో నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య,టిపిసిసి సోషల్ మీడియా సెక్రటరీ చామల రఘుపతి రెడ్డిలున్నారు.

రిపబ్లిక్ దినోత్సవం నుంచి

# రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు

- ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి
- అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తాం
- మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో రూ.44 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనుల ప్రారంభం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేడ్చల్ మేజర్ న్యూస్ (జనవరి 16)ః రిపబ్లిక్ దినోత్సవం నుంచి రాష్ట్రంలో అర్హులైన రైతులకు ఎకరాకు రూ.6 వేల రైతు భరోసా, ఇళ్ల స్థలం ఉంది అర్హు లైననిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల స్థలాలను ఇచ్చే కార్య క్రమా లను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మిగతా 3లో

# పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- 31న మొగిలిగిద్దకు సీఎం రేవంత్ రెడ్డి
- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 16): విద్యార్థిని, విద్యార్థుల అబివృద్ధికి పాఠశాలే పునాధి అని, ఎంతో చరిత్ర కలిగిన మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. ఇటీవలే పాఠశాల పూర్వ విద్యార్థి మొగిలిగిద్ద గ్రామస్థుడైన ప్రొఫేసర్ హరగోపాల్ సీఎం రేవంత్ రెడ్డిని కలసి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏర్పాటై 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలకు హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ మేరకు జనవరి 31న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాఠశాలలో నిర్వహించే ఉత్సవాలకు హాజరవుతున్నారు.

మిగతా 3లో

రైతు సమస్యలు పరిష్కరించడంలో

# కాంగ్రెస్ విఫలం

- అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి
- రైతుల పక్షాన ప్రభుత్వంపై కొట్లాడుతాం
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కార్తీక్ రెడ్డి



చేవెళ్ల, మేజర్ న్యూస్ (జనవరి 16) అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆరోపించారు. గురువారం చేవెళ్లలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పట్లొళ్ల కార్తీక్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్నం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు అడ్డగోలు హామీలు ఇచ్చారని, గ్యారంటీ కార్డులు కొట్టించి మరీ కాంగ్రెస్ నేతలు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చాక ఉచిత బస్సు తప్ప ఏ హామీలు అమ లు కాలేదని మండిపడ్డారు మిగతా 3లో



# అభివృద్ధి సంక్షేమానికి చిరునామా కాంగ్రెస్ ప్రజా పాలన

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 16):అభివృద్ధి సంక్షేమానికి చిరునామా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన అని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత రెడ్డి మున్సిపల్ అధికారుల లతో కలిసి జనరల్ నిధులతో తెలంగాణ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి సుమారు 45 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్కొక్క గ్యారెంటీని అమలు చేస్తూ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పని చేస్తుందని అన్నారు. అనంతరం బట్టేల్ గుట్ట పార్క్ బురుజు పై ఉన్న ఆహ్లాదకర వాతావరణంలో ఆస్వాదిస్తూ పార్క్ మొత్తం కలియ తిరిగారు. కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అందుకు ఎప్పటికప్పుడు ప్రజలకు ఏ అవసరాలు ఉన్నాయి అనే పరిశీలన చేస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. డిప్యూటీ మేయర్ ఇబ్రహం శేఖర్ మాట్లాడుతూ... ప్రభుత్వం నుండి ఎన్నో నిధులతో అభివృద్ధి కొనసాగుతున్న ఇంకా మౌలిక సౌకర్యాల కొరకై ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అధిక నిధులతో ఆనిధులనుండి ప్రభుత్వ పాఠశాలలోనున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ పాఠశాలలకు కొంత పైకమును విడుదల చేస్తే సమాజంలో నిరుపేదను ఇంకా మరింత అభివృద్ధి చేసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సరస్వతి, డి ఈ లు నరసింహారాజు, జ్యోతి, మేనేజర్ నాగేశ్వరరావు, ఆర్వో వేణుగోపాల్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, కార్పొరేషన్ సిబ్బంది,కార్పోరేటర్లు ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్ల గూడెం సంతోషి శ్రీనివాస్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు పార్టీ కార్యకర్తలు మహిళలు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న తోటి మిత్రుడికి అండగా నిలిచిన బాల్యమిత్రులు

★పక్షవాతంతో మంచంపట్టిన చిన్ననాటి స్నేహితుడి వైద్యానికి రూ. 62వేలు అందించిన మిత్రులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 16): తమతో పాటు కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రుడు అనుకోనివిధంగా అనారోగ్యానికి గురై మంచంపట్టినట్లు తెలుసుకున్న ఆ మిత్రబృందం తోటి మిత్రుడికి అండగా నిలిచేందుకు ముందుకువచ్చి స్నేహం విలువను చాటారు. వివరాల్లోకి వెళితే మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పల్లేటి శివ గతకొంత కాలంగా పక్షవాతం బారినపడి మంచానికే పరిమితమయ్యాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న శివతో కలిసి చ దువుకుని వివిధ రంగాల్లో స్థిరపడ్డ మాడ్గుల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 2009-10 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన స్నేహితులంతా తమచిన్ననాటి మిత్రుడికి అండగా నిలిచేందుకు ముందుకువచ్చి శివ వైద్య ఖర్చులకు గాను స్వచ్ఛందంగా సమకూర్చుకున్న 62వేల రూపాయలను గురువారం అప్పారెడ్డిపల్లికి చేరుకొని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ బాల్యమిత్రుడు పక్షవాతం బారినపడడం బాదాకరమని, ఆయన తిరిగి యధాస్థితికి చేరుకోవడానికి అయ్యే వైద్యానికి తమవంతు సహకారం ఎల్లవేళలా వుంటుందని భరోసానిచ్చారు. అదేవిధంగా తన వైద్యానికి తోడ్పాటునిచ్చి అండగా నిలిచిన మిత్రబృందానికి పల్లేటి శివతో పాటు ఆయన కుటుంబీకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పీడి యాక్టు ఉన్నా పనితనం మారలేదు

- దేవాలయల హుండీ దొంగ అరెస్టు - పట్టణ సిఐ విజయ్‌కుమార్




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 16): దొంగ తనాలు చేసి ఎన్నోసార్లు పోలీసులకు దొరికిపోయి జైలు పాలైనా అతని పద్దతిలో మాత్రం మార్పు రాలేదు. తాళం వేసి ఉన్న ఇండ్లు, దేవాలయాలను టార్గెట్‌గా ఎంచుకుని దోచుకోవడం అతనికి వెన్నతో పెట్టిన విద్య. చివరకు పోలీసులు ఆ దొంగపై పీడియాక్టు నమోదు చేసి జైలుకు పంపినా తిరిగి వచ్చాక అలవాటుగా మారిన దొంగతనం మానుకోలేకపోయాడు. ఓ ఆలయంలోని హుండీ చోరీకి ప్రయత్నించి పోలీసులకు అడ్డంగా దొరికిపోయిన కేటుగాడి కథ ఇది. గురువారం షాద్‌నగర్ పట్టణ సిఐ విజయ్‌కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం నందిగామ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన కొనిరెడ్డి వంశికి నేర చరిత్ర ఉంది. గతంలో ఆలయాలు, తాళం వేసిన ఇండ్లు, బైక్‌లు దొంగతనం చేస్తు నందిగామ, కొత్తూరు, మహేశ్వరం,కడ్తాల, తలకొండపల్లి, శంషాబాద్, షాబాద్, కల్వకుర్తి, వెల్దండ, మూసాపేట, జడ్చర్ల పోలీస్ స్టేషన్లలో ఇత డిపై 24 కేసులు నమోదై ఉన్నాయి. నేరప్రవృత్తి మారకపోవడంతో నిందితుడిపై పోలీసులు పీడియాక్టు నమోదు చేసి జైలుకు పంపారు. జైలు జీవితం గడపి తిరిగి వచ్చిన నిందితుడు యధావిధిగా దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఈ నెల 14న రాత్రి షాద్‌నగర్ పట్టణంలోని రైతుకాలనీలో గల కోటమైసమ్మ ఆలయానికి పూజారి విఠల్ రావు తాళం వేసి ఇంటికి వెళ్లిపోయాడు. ఎప్పటిలాగే మరునాడు ఉదయం ఆలయానికి వచ్చి చూడగా ఆలయంలో హుండీ పగలగొట్టి ఉండటాన్ని గమనించాడు. ఈ విషయమై స్థానిక పోలీసులకు పూజారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు విచారణ చేపట్టారు. సాంకేతిక ఆధారాలతో నిందితుడిని అనుమానంతో పోలీసులు అదుపులోనికి తీసుకుని విచారించగా నేరం చేసినట్లు అంగీకరించాడు. నిందితుడి నుండి హోండాషైన్ ద్విచక్ర వాహనాన్ని స్వాదీనం చేసుకున్న పోలీసులు గురువారం అతడిని రిమాండ్‌కు తరలించారు.సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి ఆదేశాల మేరకు శంషాబాద్ డిసిపి రాజేష్, అడిషనల్ డిసిపి రామ్‌కుమార్, సైబరాబాద్ క్రైమ్ డిసిపి నర్సింహ్మా, అడిషనల్ డిసిపి రామ్ కుమార్, క్రైమ్ ఏసిపి శ శాంక్ రెడ్డి, సిసిఎస్ శంషాబాద్ ఇన్‌స్పెక్టర్ పవన్, సబ్ ఇన్‌స్పెక్టర్ అవినాష్, షాద్‌నగర్ ఏసిపి ఎన్‌సిహెచ్ రంగస్వామి పర్యవేక్షణలో పట్టణ సిఐ విజయ్ కుమార్ నేతృత్వంలో అతి తక్కువ సమయంలో కేసు చేదనలో చురుకుగా వ్యవహరించిన విచారణాదికారి డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు, డిటెక్టివ్ ఎస్ఐ శరత్‌కుమార్, కానిస్టేబుల్‌లు మోహన్, కరుణాకర్, జాకీర్, రాజు, రఫీలకు ఉన్నతాధికారుల ద్వారా రివార్డు అందిస్తామని సిఐ తెలిపారు.

# రైతులకు భూమికి భూములు ఇచ్చేవరకు పోరాటం చేస్తాం : రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 16): తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ కోసం గ్రీన్ ఫీల్డ్ రోడ్డు 330 ఫీట్లతో నిర్మించడానికి రైతుల వద్ద భూములు బలవంతంగా లాక్కోవడం దారుణమని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. అవుటర్ రింగ్ రోడ్డు నుంచి ఫ్యూచర్ సిటీ వరకు నిర్మించే గ్రీన్ పీల్డ్ రోడ్డుకు రాచులూరు, గాజుమర్ల తండా రైతుల నుంచి సేకరించిన భూములను పరిశీలించి రైతుల బాధలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెండు పంటలు పండించుకునే భూములను కారు చౌకగా తీసుకోవడానికి పోలీసులతో భయభ్రాంతులకు గురిచేసి సర్వే చేయడం దారుణమని అన్నారు. బయటి మార్కెట్లో కోట్ల రూపాయలు పలుకుతుంటే కేవలం 70 లక్షల రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకోవడం రైతులను మోసం చేయడం అని ఆరోపించారు. కొంతమంది రైతులు పొలం పోతే మా జీవితాలు రోడ్డు మీద పడతాయని భూమికి భూమి ఇచ్చేవరకు మా భూములు ఇచ్చేది లేదని రైతులు తమ ఆవేదనను వెల్లివిచ్చుతున్నారని వారు తెలిపారు. ప్రభుత్వం రైతులకు న్యాయం చేసే వరకు పోరాటం నిర్వహిస్తుందని ఈ సందర్భంగా తెలి పారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సామెల్ ,రామచందర్, నరసింహ, కవిత, చంద్రమోహన్, జగన్, మధుసూదన్ రెడ్డి, బుట్టి బాలరాజ్, శేఖర్, శ్రీనివాస్, కుమార్, చందుజ్ రాములు, నరసింహా, కాళిదాసు, పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజయం బిజెపిదే కావాలి

## మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 16): కార్పొరేషన్ ల్లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిజెపి అధికార పీఠాన్ని దక్కించుకోవాలని నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్ అన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఎన్నికలు ఏవి వచ్చినా బిజెపి అధికార పీఠాన్ని దక్కించుకోవాలని ఆ దిశగా నూతన అధ్యక్షులు పనిచేయాలని మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ కోరారు. మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి నూతన అధ్యక్షులుగా మీర్పేట్ మొదటి అధ్యక్షుడిగా పసునూరి బిక్షపతి చారి మీర్పేట్ రెండో అధ్యక్షుడీగా తులసి ముఖేష్ ముదిరాజ్ నియమితులైన సందర్భంగా వారు అందెల శ్రీరాములు యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించే ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం నూతన అధ్యక్షులకు శాలవాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలకు అందే విధంగా చూడాలని అందనీయెడల ప్రభుత్వ హామీ ఇచ్చిన పథకాలని అమలు చేసే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని కోరారు. బిజెపి సీనియర్ నాయకుల సలహాలు తీసుకుంటూ బిజెపి కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారిని ఉత్తేజపరుస్తూ ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కీసర హరినాథ రెడ్డి, కీసర జమున కృష్ణారెడ్డి, ఏ. భీమ్రాజ్, శ్యామ్సుందర్, తులసి, వెంకటేశం, కాశీరం యాదవ్, జగన్ ముదిరాజ్, కార్తీక్ సాగర్, రుద్ర వెంకటేష్, పాలెం నరేందర్ గౌడ్, శ్రీనివాసచారి, కృష్ణమాచారి, రమేష్, చందు, గోపాల్, సత్తయ్య, మారుతి, భాస్కర్ చారి, స్వర్ణాచారి, ప్రభాకర్ చారి, అనిల్, జయపాల్ రెడ్డి, రాము చారి, బీజేపీ నాయకులు కార్యకర్తలు బిజెపి అభిమానులు పాల్గొన్నారు.

# ఈనెల 19వ తేదీన వాహనాల బహిరంగ వేలం

తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 16) : గతకొంత కాలంగా సీజ్ చేసిన వాహనాలను ఈ నెల 19వ తేదీన వేలం వేయనున్నట్లు ఇబ్రహీంపట్నం ఆర్టీవో సుభాష్‌చంద్రారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కారణాల వల్ల సీజ్ చేసిన వాహనాలను తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మన్నెగూడలోని ప్రాంతీయ రవాణా కార్యాలయం ఆవరణలో బహిరంగ వేలం వేయడం జరుగుతుందన్నారు.వేలంలో పాల్గొనే వారు 500 రూపాయల దరఖాస్తు రుసుం చెల్లించి 2000 రూపాయలను డిపాజిట్ చేయాలన్నారు. ఆదివారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు వేలం పాట ఉంటుందని పేర్కొన్నారు.సీజ్ చేసిన వాహనాలు కావాలనుకునే యాజమానులు 18వ తేదీలోపు పూర్తి చలాన్లు చెల్లించి వాహనాలు పొందావచ్చని ఆయన తెలిపారు.నూతనంగా వాహనాలు పొందాలనుకునే ఆసక్తి ఉన్నవారు వేలంలో పాల్గొనవచ్చని సూచించారు.

రిపబ్లిక్ దినోత్సవం నుంచి

# రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు




**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఆయన మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో రూ.44 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను గురువారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, పురపాలక చైర్మన్ దీపికనర్సింహా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ తో కలిసి రూ.38 కోట్ల అమృత్ పథకం నిధులతో 5 మంచినీటి ట్యాంకులు, రూ. 6 కోట్ల నిధులతో అంతర్గత సీసీ రోడ్లు, యూజీడీలు, రూ.25 లక్షల నిధులతో తుమ్మ చెరువు కట్టకు కంచె వంటి అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ నెల 26 నుండి సీఎం రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారెంటీలలో ఎకరాకు రూ.6 వేలు రైతు భరోసా, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు తదితర కార్యక్రమాలను అమలు చేయబోతున్నామన్నారు. రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం లో సాగుతున్నాయని మహేందర్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకులు నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 16):కమిషనర్ ఆఫ్ కాలేజీయెట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాలను అనుసరించి బడంగ్పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024 -25 విద్యా సంవత్సరానికి గాను తెలుగు సబ్జెక్టులో ఒక ఖాళీని అతిథి అధ్యాపకులు నియామకం కోసం ప్రొఫెసర్ చలసాని ప్రసాద్ అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రకటన విడుదల చేశారు. మొత్తం ఖాళీలు ఒకటి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు పీజీలో మినిమం 55 శాతం మార్కులు ఎస్సీ ఎస్టీలకు 50 శాతం సంబంధిత సబ్జెక్టులో పీహెచ్డీ నీట్ కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా బోధన అనుభవం కలిగిన వారికి వెయిటేజీ ఇస్తామని వీరు తమ సర్వీస్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుందని కోరారు. ఎంపికైన అభ్యర్థులకు బయోమెట్రిక్ అటెండెన్స్ ప్రకారం అవర్ లీ బేసిక్స్ 72 గంటల ప్రాతిపదికన గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అర్హులైన అభ్యర్థులు విద్యార్హత సర్టిఫికెట్ తో పాటు బయోడేటా 21 జనవరి సాయంత్రం ఐదు గంటల లోపు కళాశాల కార్యాలయంలో సమర్పిం చాలని ఇంటర్వ్యూ హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతుందని బిఎంసి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ చలసాని ప్రసాద్ పత్రిక ప్రకటనలో తెలిపారు.

# జాతీయ యువజన దినోత్సవ వేడుకలు




బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 16): యువతకు వివేకనంద స్ఫూర్తి ప్రదాత అని ఆయన బోధనాలు ఎప్పుడు యువతలో చైతన్య నింపుతాయని బడంగ్పేట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చలసాని ప్రసాదు అన్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ధావుత్ ఖాన్ గూడ లోనున్న డిగ్రీ కళాశాల లో ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో యువజన దినోత్సవం వేడుకలతో పాటు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. వివిధ పోటీలలో విద్యార్థులు పాల్గొన్న వ్యాసరచన, పోస్టర్ మేకింగ్, మెహింది కాంప్యూటీషన్ మరియు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు కోఆర్డినేషనర్ కాలేజీ ప్రిన్సిపల్ అధ్యాపాకులచే బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ సిహెచ్ ప్రసాద్ మాట్లాడుతూ.... యువతకు వివేకానంద స్ఫూర్తి ప్రదాత అని ఆయన బోధనాలు యువతలో ఎప్పుడు చైతన్య నింపుతాయని వివేకానంద ఆదర్శాలు యువత పాటించాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ మాట్లాడుతూ... స్వామి వివేకానంద క్రమశిక్షణ యువతకు ఆధ్యాత్మికత విద్యార్థులకు ఎంతో ఆదర్శం అన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. జ్యోతి మాట్లాడుతూ.... వివేకానంద బలమే జీవితం, బలహీనతనే మరణం అని అన్నారు. ప్రతి విద్యార్థి యువత లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. అతిథులుగా వచ్చిన డాక్టర్ చందుజి మాట్లాడుతూ... స్వామి వివేకానంద లాగా యువత విద్యార్థులు జీవితంలో ఎదగాలంటే క్రమశిక్షణతో పాటు లక్ష్యాలు ఉండాలన్నారు. నీ వెనుక ఏముంది నీ ముందే ముందీ నీకు అనవసరం నీలో ఏముందనేది ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అద్యపాకులు సిహెచ్ రామరాజు, నరసింహ రాజు, రేవతి, విజయశ్రీ, కృష్ణవేణి,సురేఖ, సుస్మిత, మాధవి, నరసింహ, సురేష్, వెంకన్న, నాన్ టీచింగ్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన వారందరికీ కొత్త రేషన్ కార్డులు

## రేషన్ కార్డుల సర్వే జాబితాను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 16):అర్హత కలిగిన వారందరికీ కొత్త రేషన్ కార్డులు అందేలా, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు కృషి చేస్తారని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో పలు వార్డులలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన కొత్త రేషన్ కార్డుల సర్వే ప్రక్రియను స్థానిక కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వేలో భాగంగా అర్హత కలిగిన వారందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేసిందని అన్నారు. అందులో భాగంగా ఈ నెల 16 గురువారం నుండి 20వ తారీకు వరకు కొత్త రేషన్ కార్డుల సర్వేను, క్షేత్రస్థాయిలో పరిశీలించి, 26వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను జారీ చేయనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**మొదటిపేజీ తరువాయి...** ఇందులో బాగంగానే గురువారం మొగిలిగిద్ద గ్రామంలోని ఉన్నత పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలసి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సందర్శించి పాఠశాల ఆవరణలో ప్రొఫేసర్ హరగోపాల్‌తో కలసి గ్రామస్థులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ నారాయణ రె డ్డి మాట్లాడుతూ మొగిలిగిద్ద గ్రామంలోని పాఠశాలకు కావలసిన వసతులు, నూతన భవన నిర్మాణానికి రెండు రోజుల్లో ఆర్డివో సమగ్ర వివరాలు సేకరించి అందుకు సంభందించిన పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శంకుస్థాపన కార్యక్రమాలు ఉంటాయన్నారు. పాఠశాలలలో సైన్స్‌ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ వంటి వసతుల కోసం స్టేజ్ కన్సల్టెన్సిలను పిలిచి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని, పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా చురుకైన వారిని కేటాయించాలని డీఈవోకు ఆదేశాలు జారీచేశారు. అదేవిదంగా జూనియర్ కళాశాలలో అటెండర్ నియామకం చేపట్టాలని సూచించారు. పాఠశాలతో పాటు గ్రామంలో ప్రజలకు అవసరమయయ్యే డ్రైనేజి, సిసి రోడ్లు, పిహెచ్‌సి ఏర్పాటు జరుగుతుందన్నారు.

## మొగిలిగిద్ద పాఠశాలకు ఘనమైన చరిత్ర – ఎమ్మెల్యే




ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ మొగిలిగిద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఘనమైన చరిత్ర ఉందన్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణా రావు, గవర్నర్ సత్యనారాయణ రెడ్డి, ఉస్మానియా విసి మల్లారెడ్డి, ప్రొఫేసర్ హరగోపాల్ వంటి వారు ఈ పాఠశాలలో చదివారని గుర్తుచేశారు. సమాజ సేవ కోసం ప్రొఫేసర్ హరగోపాల్ వంటివారు పాఠశాల 150 వసంతాల ఉత్సవాలకు సీఎంని ఆహ్వానించడం జరిగిందన్నారు. గతంలో పాఠశాలను సంద ర్శించిన సమయంలో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్ వంటి సమస్యలు తన దృష్టికి వచ్చాయని వెంటనే వాటిని పరిష్కరించామని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తనవంతుగా సమాయ సహకారాలు అందిస్తానన్నారు. ఇక్కడి ప్రాంత విద్యార్థులకు ఇంజనీరింగ్ కళాశాల లేకపోవడం ఇబ్బందిగా ఉందని, ముఖ్యమంత్రితో విన్నవించి కళాశాల ఏర్పాటుకు కృషిచేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డిఇఓ సుశిందర్ రావు, డిపివో సురేష్ మోహన్, ఆర్డివో సరిత తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలు పరిష్కరించడంలో

# కాంగ్రెస్ విఫలం

**మొదటిపేజీ తరువాయి...** ఆగస్టు 15 రోజున బహిరంగ సభలో రుణమాఫీ పూర్తయినట్లు ప్రకటిం చారని, కానీ ఇప్పటి వరకు ఏ గ్రామంలోనూ 35 శాతానికి మించలేదని విమర్శించారు. అంతకుముందు మంత్రులు ఒకసారి రూ.46 వేల కోట్లని, కేబినెట్ మీటింగ్ పెట్టి రూ.42 వేల కోట్లని, మరోసారి రూ.26 వేల కోట్లని మూడు రకాలుగా మాట్లాడారని మండిపడ్డారు. చివరికి రూ.18 వేల కోట్ల రుణమాఫీ చేశామని ప్రకటించి రైతుల అకౌంట్లలో రూ.7 వేల కోట్లే జమ చేశారని ఆరోపించారు. తాను గతంలో ప్రాతినిధ్యం వహించిన కొడంగల్ నియోజక వర్గంలోని ఏ గ్రామమైనా తీసుకొని గ్రామ సభ పెట్టి హామీలపై చర్చిద్దామని సీఎం రేవంత్ రెడ్డికి చాలెంజ్ చేశానని గుర్తుచేశారు. కనీసం 40 శాతం హామీలన్నా అమలైనట్లు తేలితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని ప్రకటించానని, అయినా సీఎంకు చీమకుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. కేసీఆర్ ఎకరాకు రూ.5 వేలు ఇస్తే రేవంత్ రెడ్డి రూ.7,500 ఇస్తానని హామీ ఇచ్చారని, ఇప్పుడు రూ.5 వేలకు కూడా దిక్కులేదని ఎద్దేవా చేశారు. రైతు బంధు, రుణమాఫీ, 4వేల పింఛన్, తులం బంగారం ఇలా ఏ హామీ అమలు కావడం లేదని, వీటన్నింటికి నిరసనగా నేడు (శుక్రవారం) షాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ రస్తాలో చేపట్టనున్న రైతు నిరసన దీక్షకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్నట్లు తెలపారు. చేవెళ్ల నియోజకవర్గంలోని రైతులంతా పెద్ద ఎత్తున తరలివచ్చి ధర్నా (నిరసన) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. రైతుల సమస్యలపై రైతుల పక్షాన ప్రభుత్వంతో కొట్లాడుతామని అన్నారు. చేవెళ్ల నియోజ కవర్గంలోని షాబాద్ నుంచి ప్రారంభం కానున్న రైతు దీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతాయని ప్రకటించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, రైతుల తరపున కొట్లాడాలని మాజీ సీఎం కేసీఆర్ చెప్పిన కార్యక్రమం కాబట్టి భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. చేవెళ్లకు ఒక చరిత్ర ఉందని, ఏ పార్టీ ఏ కార్యక్రమం తీసుకున్నా ఇక్కడి నుంచి మొదలు పెడితే సక్సెస్ అవుతుందన్నారు. రైతుల తరపున కొట్లాడబోతున్నాం కాబట్టి తప్పకుండా విజయం చేకూరుతదని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ చేవెళ్ల, శంకర్‌పల్లి మండల అధ్యక్షులు పెద్దొళ్ల ప్రభాకర్, గండిచర్ల గోవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి దేశమొళ్ల ఆంజనేయులు, షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాశ్ రెడ్డి, సీని యర్ నాయకులు విఘ్నేశ్ గౌడ్, గుడిపల్లి శేఖర్ రెడ్డి, గోనె కరుణాకర్‌రెడ్డి, భరత్‌రెడ్డి, హన్మంత్ రెడ్డి, రామాగౌడ్, బి.నర్సింలు, కెప్టెన్ అంజన్ గౌడ్, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఘని, మాజీ ఎంపీ టీసీ ఎల్లన్న, బీఆర్ఎస్ నాయకులు దండు సత్యం, ఎన్ను జంగారెడ్డి, వీరాంజనేయులు, నవీన్, వీరస్వామి, జి.నర్సింలు, బ్యాగరి సుదర్శన్, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త స్థాయి నుండి మండల అధ్యక్షుడిగా యాధిష్



తుక్కుగూడ ఫ్రీ హెల్త్ క్యాంపు బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మణ్‌కు సన్మానం

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 16): సామాన్య కార్యకర్త స్థాయి నుండి మండల అధ్యక్షుడుగా మండలంలోని డబిల్ గూడ గ్రామానికి చెందిన టి యాధిష్ ఎన్నికైన్నారు. రాజకీయ ప్రస్థనం: 1990 నుండి రాష్ట్రీయ స్వయం సేవక్ సంగ్ లో పనిచేసి, 1993 సంవత్సరంలో ఆర్ఎస్ఎస్ లో ప్రథమ వర్ష పూర్తిచేసి, 1999 సంవత్సరంలో ఉమ్మడి పెండ్యాల గ్రామ బీజేపీ అధ్యక్షునిగా, 2003 సంవత్సరంలో



వికాస్ తీర్థయాత్ర బైక్ ర్యాలీలో

## పార్టీ బలోపేతానికి కృషి



యువ మోర్చా కార్యవర్గం సమావేశంలో మాట్లాడుతూ యాధిష్

బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేసి, 2007 నుండి 2014 వరకు రెండు పర్యాయలు బీజేవైఎం మహేశ్వరం మండల శాఖ అధ్యక్షునిగ పనిచేసి,2014 నుండి 2018 వరకు బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేసి 2018 నుండి 2024 వ సంవత్సరం వరకు బీజేవైఎం రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా పనిచేయడం జరిగింది. పార్టీ అభివృద్ధికి అనేక ఉద్యమలు ,పోరాటలు చేశారు. బీజేపీ జిల్లా పార్టీ మహేశ్వరం మండల శాఖ బిజెపి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన్నట్లు ప్రకటించింది. ఈ సందర్భగా యాధిష్ మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ గ్రామ గ్రామన బలోపేతనికి కృషి చేస్తామని అన్నారు. మండల అధ్యక్షుడి పదవి రావడానికి కారణం అయినా బస్వ పాపయ్య గౌడ్‌కి, మిద్దె సుదర్శన్ రెడ్డికి . ప్రత్యేక




శంషాబాద్‌లో కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా కొవ్వత్తుల ర్యాలీ



నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయాలని ధర్నాలో



ప్రజా సంగ్రామ యాత్రలో బండి సంజయ్‌కు కత్తి బహుకరిస్తున్న యాధిష్

దన్యవాదాలు తెలిపారు.

## బీజేపీ తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షురాలుగా హేమలతరాజుగౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 16): భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షురాలుగా తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన బరిగెల హేమల తరాజుగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా పార్టీ ప్రకటించింది. ఈ సందర్భంగా హేమలతరాజుగౌడ్ మాట్లాడుతూ. నా పై ఎంతో నమ్మకంతో పార్టీ ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని పార్టీ అభివృద్ధికై మరింత కష్టపడి పనిచేస్తానని తెలియజేస్తూ. నమ్మకంతో పార్టీ బలోపేతనికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ బాధ్యతను అప్పగించిన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, తుక్కుగూడ మున్సిపల్ మాజీ అధ్యక్షులకు, కౌన్సిలర్లకు,సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్
## రెచ్చిపోతున్న గంజాయి ముఠా : టి.మాధవరెడ్డి



గంజాయి వినియోగంలో యువకులు (ఫైల్)

గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 16) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని వేస్టండ్ కాలనీలో నిర్మానుష్య ప్రాంతాల్లో గంజాయి సేవిస్తున్నారని, దీంతో స్థానిక ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని టి.మాధవరెడ్డి అన్నారు. పెరిగిపోతున్న గంజాయి మాఫీయాపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా యువత ఈ మత్తుకు ఆకర్షితులై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వివరించారు. ఈ సందర్భంగా టి.మాధవరెడ్డి మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వినియోగం, సంబంధిత నేరాలు ఏ సంఘం సామాజిక ఆకృతికి హానికరమని, ఈ సమస్యను పరిష్కరించడానికి తక్షణ చర్య అవసరమన్నారు. అధికారులు, ప్రజల నుంచి చర్యలను ప్రోత్సహించడం ద్వారా అవగాహన పెంచి గంజాయిని నిర్మూళనకు కృషి చేయాలన్నారు. ఈ గంజాయి నేరస్తులపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అప్రమత్తత ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నివారణ వ్యూహాలు, నిఘా వ్యవస్థలను అమలు చేయడానికి పోలీసు వ్యవస్థ కృషి చేయాలన్నారు. గంజాయి నివారణకు పూర్తి స్థాయిలో శ్రమించాలని సూచించారు.

# మాడ్గులలో దివంగత సూధినికి ఘన నివాళులు

- మండల వ్యాప్తంగా తరలివచ్చిన కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు
- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సూధిని భూమికను కొనియాడిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు బికెఆర్





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 16): విలువలతో కూడిన రాజకీయాలు సల్పి మాడ్గులకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన దివంగత సూధిని నేటి తరం యువతకు ఆదర్శప్రాయులని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. శాసనసభ్యులుగా, పార్లమెంట్ సభ్యులుగా, మంత్రిగా, రాజ్యసభ సభ్యులుగా పలుమార్లు చట్టసభలకు ఎన్నికైన ఆయన తనకున్న సత్సంబంధాలతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు జాతీయస్థాయిలో అప్పటి యూపిఏ ప్రభుత్వంలోని అన్ని భాగస్వామ్య పార్టీలను ఒప్పించిన ఘనత జైపాల్‌రెడ్డిదని బికెఆర్ పేర్కొన్నారు. మాడ్గుల మండల కేంద్రంలో మాజీ కేంద్రమంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డుగ్రహిత దివంగత సూధిని జైపాల్‌రెడ్డి 83వ జయంతి కార్యక్రమాన్ని గురువారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాడ్గుల మాజీ జడ్పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి, ఆర్కపల్లి మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా స్థానిక మాడ్గుల- మాల్ ప్రధాన రహదారి పక్కన ఉన్న సూధిని విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి ప్రజలు, పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, మండల కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షులు, బ్రాహ్మణపల్లి సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు, కలకొండ మాజీ సర్పంచ్ గౌర్రె రవీందర్‌రెడ్డి, కిసాన్‌సెల్ మండల ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, నాగిల్ల మాజీ సర్పంచ్ బొజ్జ నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు నేనావత్ హరిలాల్‌నాయక్, మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాసాని గోపాల్‌రెడ్డి, సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శరత్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, కల్లు తిరుపతిరెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు అల్వాల వెంకటయ్యగౌడ్, నేనావత్ రాజునాయక్, జడల అంజయ్య, బావండ్లపల్లి నర్సింహ్మ, వెంకటయ్య, కాట్రావత్ సురేష్‌నాయక్,బోదాసు వెంకటయ్య, మసున విష్ణునేత, వడ్డేపల్లి నవీన్‌గౌడ్, ఎర్కలి శివగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాబా, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్‌లతో పాటు మాడ్గుల మాజీ ఎంపిటిసి ముదెంటి దేవయ్యగౌడ్, అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, అవురుపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ బాలమోని వెంకటయ్యగౌడ్, మార్కెట్‌కమిటి డైరెక్టర్లు పల్లె జంగయ్యగౌడ్, జెల్ల రమేష్‌గౌడ్ మహిళా కాంగ్రెస్ మండలాధ్యక్షురాలు విజయరెడ్డి, సూధిని అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎంపీలను కలిసిన చేవెళ్ల బీజేపీ అధ్యక్షులు



చేవెళ్ల, మేజర్ న్యూస్ (జనవరి 16)భారతీయ జనతా పార్టీ చేవెళ్ల మండల అధ్యక్షులుగా నియమితులైన అత్తెల్లి అనంత్ రెడ్డి చేవెళ్ల, మెదక్ ఎంపీలు విశ్వేశ్వర్ రెడ్డి, రఘు నందన్ రావు, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జాల ప్రేమేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్ల ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ బలోపేతానికి నిరంతరం పాటుపడాలని, అందరిని కలుపుకుని పార్టీ కోసం పని చేయాలని వారు అనంత్ రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శర్వాలింగం, మాజీ మండల అధ్యక్షుడు పాండురంగారెడ్డి, నాయకులు, నాయకులు సామ మాణిక్య రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, చంద్రశేఖర్, చాకలి శ్రీనివాస్, శంకర్, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, విజయసింహారెడ్డి, బాల్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మచందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కొత్తూరులో 'మల్లన్న' 'పోచమ్మ' పట్నాలతో భక్తులు

కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 16): కొమరవెల్లి మల్లన్న బ్రహ్మోత్సవాలలో భాగంగా సంక్రాంతి పర్వదినం తర్వాత వచ్చే మొదటి వారం మల్లన్న స్వామి, పోచమ్మ దేవత 'పట్నాల'తో శివసత్తులు వైభవంగా నిర్వహించారు. గురువారం కందుకూరు మండలంలోని కొత్తూరులో పోచమ్మ దేవాలయం ఆవరణలో వివిధ ఆకారాలలో 'పట్నాలు' వేశారు. శివసత్తులు భక్తులు పట్నం దాటారు. చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి : ఈటల రాజేందర్

## రాంపల్లిలో రూ. 1.5 కోట్లతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన





మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ కీసర మేజర్ న్యూస్ (జనవరి, 16):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం రాంపల్లిలో రూ. 1.5 కోట్ల నిధులతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (అర్బన్ హెల్త్ సెంటర్) నిర్మాణానికి గురువారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోంది. అర్బన్ హెల్త్ సెంటర్లు, బస్తీ దవాఖానాలు, డయగ్నోస్టిక్ సెంటర్లు, ఆశా వర్కర్లకు నిధులు అందించి ప్రజారోగ్యం కోసం కట్టుబడి ఉంది అని తెలిపారు. ఆరోగ్య కేంద్రం పూర్తి ద్వారా రాంపల్లి ప్రజలకు ప్రయోజనం:ఆరోగ్య కేంద్రం నిర్మాణం పూర్తవడం ద్వారా నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి ప్రజల వైద్య అవసరాలు తీర్చబడతాయనీ, అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనులు వేగంగా పూర్తి కావాలని ప్రజలు కోరుతున్నారని ఈటల అన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేశ్ యాదవ్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఆరోగ్య శాఖ అధికారులు, వివిధ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు.రాంపల్లి ప్రాంతంలో ఈ ఆరోగ్య కేంద్రం ప్రారంభమైతే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# కీసర మండలంలో భూముల సర్వే పర్యవేక్షణ

★ జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశాలు ★ భూముల సర్వేలో ఆధునిక పద్ధతులు, సమగ్ర నివేదికలు: కీసర తహసీల్దారుకు దిశానిర్దేశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/కీసర మేజర్ న్యూస్, మేజర్ న్యూస్ (జనవరి 16): కీసర మండలంలో భూముల సర్వే పర్యవేక్షణకు జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ కీలక ఆదేశాలు జారీ చేశారు. గురువారం రోజు క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహించి, వ్యవసాయానికి అనువైన భూములను గుర్తించి, సేకరించిన వివరాలను జాగ్రత్తగా డేటా ఎంట్రీ కోసం సిద్ధం చేయాలని తహసీల్దారుకు సూచించారు.

ముఖ్యాంశాలు:

1. జిపిఆర్ మ్యాప్ ఆధారంగా పరిశీలన: గ్రామాల వారీగా సర్వే నంబర్ల ఆధారంగా వ్యవసాయ, వ్యవసాయేతర భూముల గుర్తింపు.
2. నివేదికలు తయారీ: క్షేత్రస్థాయి తనిఖీల ఆధారంగా సమగ్ర నివేదిక సిద్ధం చేసి డేటా ఎంట్రీకి సమర్పణ.
3. సర్వేయర్ల సహకారం: లే అవుట్లు, నాలాలుగా మారిన భూములు, ఇండస్ట్రీలకు సంబంధించిన వివరాల సేకరణ. ఈ పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డితో కలెక్టర్ గౌతం చీర్యాల, గోధుమకుంట గ్రామాల సర్వే నంబర్ల పరిశీలన చేసి అవసరమైన సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, తహసీల్దారు అశోక్ కుమార్,మండల వ్యవసాయ అధికారిణి మాధవి లత,ఎఈఓ వందన, ఆర్ఐలు,సర్వేయర్, తహసీల్దారు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కొడంగల్‌లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు



కొడంగల్, జనవరి 16 (మేజర్ న్యూస్): కొడంగల్ పట్టణంలోని ఎస్బీఐ బ్యాంకు ఎదురుగా సిటిజన్ క్లబ్ ఆవరణలో నేడు (శుక్రవారం) రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు తెలిపారు. పోటీలు డే అండ్ నైట్ నిర్వహించడడం జరుగుతుందని పేర్కొన్నారు. పోటీల్లో గెలుపొందిన జట్టుకు రూ.30వేలు, ద్వితీయ బహుమతి రూ.20వేలు, తృతీయ బహుమతి రూ.10వేలు, 4వ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.5వేలు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు పోటీల్లో పాల్గొనాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 8897249797 సెల్ నెం.కు సంప్రదించాలని తెలిపారు.

## జిల్లాలో 9 మందికి ఏఎస్ఐ లకు ఎస్సైలుగా పదోన్నతి

★ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 16): జిల్లాలో 9 మంది ఏఎస్ఐ అధికారులకు ఎస్సైలుగా పదోన్నతి రావడం జరిగిందని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు.ఇట్టి అధికారులు ఇటీవల ట్రైనింగ్ పూర్తి చేసుకొని జిల్లా ఎస్పీకి రిపోర్ట్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఎస్సైలుగా ప్రమోషన్ పొందిన అధికారులందరికి అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి వారికీ సేవ చేస్తూ జిల్లాకు, పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకోని రావాలని తెలిపారు.

## ఇంటింటి సర్వేతో కొత్త రేషన్ కార్డుల జారీ



కొడంగల్, జనవరి 16 (మేజర్ న్యూస్): ఇంటింటి సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం జరుగుతుందని కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ తెలిపారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, మున్సిపల్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్ మండలంలో 1068, మున్సిపాలిటీలో 294 దరఖాస్తులు కొత్త రేషన్ కార్డుల కోసం అందినట్లు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.

# సాగులో ఉన్న భూములను గుర్తించేందుకు అధికారుల సర్వే



కొడంగల్, జనవరి 16 (మేజర్‌న్యూస్): రైతు భరోసా కోసం సాగులో ఉన్న భూములను గుర్తించేందుకు సర్వే ప్రారంభించినట్లు కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ తెలిపారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కొడంగల్ పట్టణంలో సాగులో ఉన్న వ్యవసాయ భూములను గుర్తించేందుకు ఏడీఏ శంకర్‌రాథోడ్, ఏవో బీ.పూజ, ఏఈవో రాజు రాథోడ్‌తో కలిసి సర్వేను ప్రారంభించారు. సాగులో ఉన్న భూములకే రైతు భరోసా అందించాలనే ప్రభుత్వ నిర్ణయం మేరకు సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు తెలిపారు.

## మేడ్చల్ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిగా నిలీష నియామకం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 16): మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిగా నిలీష నియమితులయ్యారు. వికారాబాద్ జిల్లాకు చెందిన ఫుడ్ సేఫ్టీ అధికారి జగన్నాథం ఇంతవరకు మేడ్చల్ జిల్లాకు ఇన్చార్జ్‌గా పనిచేశారు. నిలీష నియామకంతో మేడ్చల్ జిల్లాకు పూర్తి స్థాయి ఫుడ్ సేఫ్టీ అధికారి లభించినట్లైంది.ప్రస్తుత కాలంలో కల్తీ ఆహార పదార్థాల విస్తృత ప్రభావం నేపథ్యంలో ఈ నియామకానికి కీలకత పెరిగింది. అయితే, ప్రభుత్వ శిక్షణ పూర్త్యైన తర్వాతే నిలీష పూర్తిస్థాయి బాధ్యతలు చేపడతారని ఆమె తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 16): మజీద్ పూర్ గ్రామానికి చెందిన మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి గారి తల్లి తుంకి మల్లమ్మ (90) వయోభారంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న నూతనంగా ఏర్పాటైన స్ఫూర్తి అసోసియేషన్ సభ్యులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల కోసం రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో తుంకి వెంకటేష్ (ఆర్టీసీ), జీడిమెట్ల మల్లేష్, తుంకి మల్లేష్ (పోలీస్), అంతాయిపల్లి నాగేష్, అన్ననీగల్ల మహిపాల్, తుంకి నరసింహ, తుంకి బాబు, తుంకి కుమారస్వామి, తుంకి కుమార్ (మాజీ ఉప సర్పంచ్), ఉద్దమరి వెంకటేష్, అంతాయిపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాల్లో రాణించాలి

★ సిపిఎల్ ప్రీమియర్ లీగ్ లో ఎస్.ఆర్.హెచ్ జట్టు ఘన విజయం

★ యువజన నాయకులు పాండు ముదిరాజ్



పూడూర్ మేజర్ న్యూస్ (జనవరి 16): యువత చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని యువజన నాయకులు పాండు ముదిరాజ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చింతలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సిపిఎల్ ప్రీమియర్ లీగ్ లో గెలుపొందిన చెట్లకు స్థానిక నాయకులతో కలిసి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు, శారీరక దారుడ్యాం పెరుగుతుందని అన్నారు గ్రామీణ ప్రాంత యువకుల్లో దాగివున్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడానికే టోర్నమెంట్లో నిర్వహిస్తున్నామని అన్నారు. సిపిఎల్ ప్రీమియర్ లీగ్ లో గెలుపొందిన ఎస్ ఆర్ హెచ్ జటుకు మొదటి బహుమతి షీల్డ్ తో పాటు 10000/- నగదు అందజేశారు. రన్నర్ గా నిలిచిన డిసి జట్టుకు సీల్డ్ తో పాటు 5000/-నగదు అందజేశారు గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడా రంగాల్లో రాణించి గ్రామానికి మండలానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నర్సింలు రవీందర్ రెడ్డి దుర్గాప్రసా ద్ ఆర్గనైజర్లు బాలరాజ్ ,గణేష్, అనిల్, ఇరు జట్ల కెప్టెన్ లు రాము, యాదయ్య యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ముగిసిన క్రీడా సంబరాలు..!

★ సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో క్రీడల నిర్వహణ ★ క్రీడల్లో గెలిచిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 16) : సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని మంచాల, లింగంపల్లి, చిత్తాపూర్, ఆరుట్ల, బండలేమూర్, జాపాల, లోయపల్లి, ఆగపల్లి తదితర గ్రామాల్లో నిర్వహించిన క్రీడా పోటీలు గురువారంతో ముగిశాయి. కాగజ్‌ఘట్ గ్రామంలో నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందుకూరి జగన్ హజరై, విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమన్నారు. క్రీడలు శారీరక, మానసిక, వికాసానికి దోహద పడతాయని తెలిపారు. సాధించాలన్న తపన, పట్టుదలతో ప్రయత్నిస్తే విజయాలు సొంత మవుతాయన్నారు. క్రీడాకారులు నిరంతర క్రమశిక్షణతో మెలిగి క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, క్రీడాకారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.






# మృతుల కుటుంబాలకు మాజీ సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డి రూ. 10వేల ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 16): కడ్తాల్ గ్రామంలో గతకొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పల్లుగూడెం రాములు అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 15న రాత్రి మృతిచెందాడు. అదేవిధంగా మాధారం గ్రామానికి చెందిన చిలుకల పుల్లమ్మ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి, గ్రామస్థులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మొదటగా రాములు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి మృతుడి కుటుంబీకులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా చిలుకల పుల్లమ్మ కుటుంబీకులను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవులు ఉన్న లేకున్నా ఆపదలో ఉన్నవారికి అండగా వుంటూ ప్రజాసంక్షేమమే తన ధ్యేయమని, ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమానికి కృషిచేస్తానని తెలిపారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత సమయంలో మాజీ సర్పంచ్ వెంట మాజీ మార్కెట్‌కమిటి డైరెక్టర్ లాయక్ అలీ, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు నర్సింహ్మా, మూడ బాలయ్య, మూడు యాదయ్య, జంగయ్య, కేశని బుచ్చయ్య, బొల్ల సత్యనారాయణ, నర్సింహ్మా, మూడ అశోక్, బిక్షపతి, బాబులు, పాండు, శేఖర్ తదితరులు ఉన్నారు.




# ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి

## నల్లజెర్వు ప్రీమియర్‌లీగ్ క్రికెట్‌పోటీల విజేతలకు పార్టీలకతీతంగా బహుమతులు అందజేసిన నాయకులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 16):ప్రతిభకలిగిన క్రీడాకారులందరిని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని నల్లజెర్వు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు అన్నారు. గ్రామీణ క్రీడాకారులంతా తమలోని ప్రతిభాపాతవాలను చాటి ఉన్నతస్థాయిలకు ఎదగాలని వారు కోరారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మాడ్గుల మండలం నల్లజెర్వు గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రీమియర్‌లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన కట్ట చిత్తరంజన్ జట్టుకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోదాసు వెంకటయ్య 10వేల 116 రూపాయల బహుమతితో పాటు ద్వితీయస్థానంలో నిలిచిన కట్ట అనిల్ జట్టుకు గ్రామానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డి వెంకట్‌రెడ్డి 7వేల 116 రూపాయల బహుమతిని అందజేశారు. అదేవిధంగా గ్రామంలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు బిఆర్ఎస్ పార్టీకి చెందిన నల్లజెర్వు తాజా మాజీ సర్పంచ్ రెడ్డి మాలతికృష్ణారెడ్డి సొంత నిధులతో కీ్రండా మైదానం చదును, శుభ్రం చేయించగా బిజెపి సీనియర్ నాయకులు రెడ్డి తిరుపతిరెడ్డి సొంత నిధులతో రెండు జట్ల క్రీడాకారులకు టీషర్టులను అందజేశారు. అదేవిధంగా గ్రామనాయకులు కల్లు దర్శన్‌రెడ్డి రెండు జట్లకు టీషర్టులను అందజేయగా, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ సొంత నిధులతో విజేతగా నిలిచిన రెండు జట్లకు షీల్డ్‌లను సమకూర్చారు. అంతేగాకుండ స్థానిక నాయకులు లిక్కి హరీష్‌రెడ్డి టోర్నమెంట్‌లో బ్యాట్లు, కట్ట జగన్ క్రీడాకారులకు కిట్టు అందజేయగా బోదాసు శివ వికెట్లు అందజేయడం జరిగింది. అదే విధంగా టోర్నమెంట్‌లో ఓటమికి గురైన రెండు జట్లుకు ఒక్కో జట్టుకు 3016 రూపాయల చొప్పున 6వేల 32 రూపాయల కన్సోలేషన్ ప్రైజ్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోదాసు వెంకటయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా జట్ల క్రీడాకారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ధనకోట మైసమ్మ ఆలయ నిర్మాణానికి రూ.5116/ల విరాళం



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 16): నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో ధనకోట మైసమ్మ ఆలయ నిర్మాణానికి స్థానిక జంగిలి కిష్టయ్య కుమారుడు జంగిలి సురేందర్ దంపతులు 5వేల 116 రూపాయల విరాళం అందజేశారు. ఈ మేరకు ముమ్మరంగా కొనసాగుతున్న అమ్మవారి ఆలయాన్ని గురువారం సురేందర్ దంపతులు సందర్శించి నిర్వాహకులకు విరాళం నగదును అందజేశారు. ఈసందర్భంగా సురేందర్ మాట్లాడుతూ అమ్మవారి ఆలయ నిర్మాణానికి గ్రామస్థులతో పాటు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకువచ్చి విరివిగా విరాళాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ఆలయనిర్వాహకులు పాల్గొన్నారు.

# వెయ్యి గొంతుకలు లక్ష డప్పుల సభను విజయవంతం చేయాలి



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 16): ఫిబ్రవరి 7న నిర్వహించే వెయ్యి గొంతులు, లక్ష డప్పుల బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఎమ్మార్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, రావుగాళ్ళ బాబు మాదిగ ఆదేశాల మేరకు గురువారం కందుకూరు మండలంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కృష్ణ మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎస్పి అధ్యక్షులు గానుగుపేట జంగయ్య, ప్రజా ప్రతినిధులు మాజీ జడ్పిటిసి పెద్దరామయ్య, మాజీ ఎంపిటిసి మాజీ కొమ్మగళ్ళ జంగయ్య, చిర్ర సాయిలు మాదిగ, మాజీ సర్పంచ్ మస్కు బాబు, అందుగుల కృష్ణ మాదిగ, ఆలేటి కృష్ణ, పాప గళ్ళ జంగయ్య, కే. భాస్కర్ మాదిగ, ఎన్. భరత్, జబ్బార్ గూడ మాజీ ఉపసర్పంచ్ పాండు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అధికారం ఏ ఒక్క పార్టీకి శాశ్వతం కాదు

▶▶ రుణమాఫీలో మాటతప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ▶▶ ప్రశ్నించిన బిఆర్ఎస్ నాయకులను పోలీసులతో అరెస్టు చేయించడం ▶▶ తెలంగాణలో రాక్షస పాలన:షర్ఫుద్దీన్ హమేద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 16):రైతు రుణమాఫీపై వ్యతిరేకతనుంచి డైవర్ట్ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావును అరెస్ట్ చేయడనికి కుట్ర పన్నుతుందని జల్ పల్లిమున్సిపాలిటి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్‌అన్నారు. గురువారం ఎర్రకుంటలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ. రుణమాఫీ పూర్తిగా చేయనందుకు సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 2018లో కొడంగల్ లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పిన రేవంత్ రెడ్డి, మాట తప్పారని, ఇప్పుడు రుణమాఫీలో మాటతప్పడమే కాకుండా పోలీసులతో అక్రమ కేసులో బిఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయించడం తెలంగాణలో రాక్షస పాలన సాగుతుందానడానికి నిదర్శనమన్నారు.రానున్న స్థానిక ఎన్నికలలో రైతులు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం నేర్పడానికి ఎదురుచూస్తున్నారన్నారు. పోలీసులు శాంతి భద్రతలను కాపాడాలని కాంగ్రెస్ నాయకుల ఆదేశాలపై దౌర్జన్యం చేస్తే ఆంధ్రప్రదేశ్ లో వైసిపి ఆదేశాలపై పని చేసిన పోలీస్ అధికారులు ఇప్పుడు ఎదురుకుంటున్న ఇబ్బందులను గుర్తించాలని, అధికారం ఏ ఒక్క పార్టీకి శాశ్వతం కాదన్నది పోలీస్ అధికారులు గమనించాలన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి, క్రీడా స్ఫూర్తితో లక్ష్యాలు చేరుకోవాలి : మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 16): యువత క్రీడా నైపుణ్యాన్ని పెంచుకుంటూ,క్రీడల్లో రాణించాలని మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి అన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా మండలంలోని కందుకూరు లో ఐపీఎల్ 6– సీజన్ ముగింపు కార్యక్రమములో గురువారం విజేతలకు నగదు బహుమతులు, మెమొంటోలు అందించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ... యువత విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తే శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉంటారని అన్నారు. క్రీడలు స్నేహభావని పెంపొందించి,శారీరక మానసిక ఆరోగ్యానికి అవసరమన్నారు. స్థానిక యువతతో కాసేపు క్రికెట్ ఆడి వారిలో క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. మొదటి బహుమతి బొక్క జంగారెడ్డిరూ.25 వేలు, ద్వితీయ బహుమతి సరికొండ పాండు రూ.15 వేలు అందించారు. సురసాని వీరారెడ్డి బ్యాట్లు, బాల్స్ అందించారు. జట్లకు స్పాన్సర్ చేసిన వారికి శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రశాంత్ కుమార్, పాముల కృష్ణ, గాదే కుమార్, జగదీష్ ,సూపర్ కృష్ణారెడ్డి ,సరికొండ జగన్, అజీజ్, శ్రీనివాస్, ఎడ్ల ఉదయ్, రాజశేఖర్, ఆర్. శేఖర్, ప్రశాంత్, పాండు గౌడ్, కార్తీక్, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రతాప్ సింగారంలో పదిరోజుల వ్యవధిలో రెండు మార్లు ఆర్‌టీసీ బస్సులలో నుండి పెద్ద ఎత్తున డిజిల్ చోరి

– సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఆర్‌టీసీ అధికారులు – సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.50వేల ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి






ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 16) : పదిరోజుల వ్యవధిలో రెండు సార్లు నైట్ హాల్ట్ బస్సుల నుండి పెద్ద ఎత్తున డిజిల్ దొంగలించిన సంఘటన పోచారం మున్సిపాలిటీ పరిధి ప్రతాప్ సింగారంలో చోటు చేసుకుంది. ప్రతాప్ సింగారం గ్రామంలో నైట్ హాల్ట్ ఉంటున్న నాలుగు ఆర్‌టీసీ బస్సులలో నుండి గత వారం రోజుల క్రితం దాదాపు 100 పైగా లీటర్ల డిజిల్ దొంగిలించగా బుధవారం రాత్రి మరో మారు దాదాపు వందకు పైగా లీటర్ల డిజిల్ చోరి జరగడంతో సికింద్రాబాద్ ఆర్‌టీసీ డిప్యూటీ ఆర్ఎం భీమ్ రెడ్డి, ఉప్పల్ డిపో మేనేజర్ శ్రీనివాస్, ఆర్‌టీసీ టాస్క్ ఫోర్స్ అధికారులు, పోలీసులు చోరి తీరు, పరిసరాలలోని సీసీ కెమరాలను పరిశీలించారు. అనంతరం మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకవెళ్ళి నైట్ హాల్ట్ బస్సులు నడపాలా వద్దా అనేదానిపై చర్చించారు.

సీసీ కెమరాలు ఏర్పాటుకు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి రూ. 50వేల ఆర్థిక సహాయం

ఆర్‌టీసీ బస్సుల నుండి రాత్రి సమయంలో వరుసగా రెండు పర్యాయాలు పెద్ద ఎత్తున డిజిల్ చోరి కావడంతో ఆర్‌టీసీ అధికారుల వినతి మేరకు సీసీ కెమరాల ఏర్పాటు కోసం రూ. 50వేల ఆర్థిక సహాయాన్ని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి గురువారం స్థానిక మున్సిపాలిటీ అధికారులకు అందించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ళలో ఏనాడు ఆర్‌టీసీ బస్సులలో నుండి డిజిల్ చోరి జరగలేదని అన్నారు. బస్సుల రద్దుతో ఉదయం సమయంలో నగరానికి వెళ్ళే ప్రజలకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉన్నందున్న బస్సులను ఎదావిధిగా నడపాలని, మరోమారు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టు దిట్టమైన భద్రత సీసీ కెమరాలు ఏర్పాటు చేయాలని దానికి కావాల్సిన ఆర్థిక సహాయం రూ. 50వేలు అప్పటికప్పుడే అందచేయడం పట్ల గ్రామస్తులు, ఆర్‌టీసీ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

# మేడ్చల్ జిల్లా నిరుద్యోగ యువతకు శుభవార్త

★ ఉద్యోగ అవకాశాలతో ఉచిత శిక్షణ

**మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిణి యం. రాధిక**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 16): మేడ్చల్ జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు జాతీయ చిన్న పరిశ్రమల సంస్థ - సాంకేతిక సేవల కేంద్రం కుషాయిగూడ, హైదరాబాద్ ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పించ నున్నారు. ఉచిత శిక్షణలు:సాఫ్ట్వేర్, యంత్రాల తయారీ (మెకానికల్), ఎలక్ట్రానిక్స్, సిఎన్సీ, సౌర శక్తి (సోలార్) వంటి రంగాల్లో శిక్షణ అందించబడుతుంది. శిక్షణా కాలం: 3 నుండి 6 నెలలు. అర్హత:విద్యార్హతలు: 10వ తరగతి , ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, బి.టెక్.వయసు: 18 నుండి 35 సంవత్సరాలు.కోర్సుల వివరాలు:1. సౌర శక్తి వ్యవస్థ ఇన్స్టాలర్ :అర్హత: 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా. శిక్షణ కాలం: 3 నెలలు. 2. థ్రూ హోల్ అసెంబ్లీ :అర్హత: ఐటిఐ, డిప్లొమా, బి.టెక్. శిక్షణ కాలం: 6 నెలలు. జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రాధిక ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంప్రదించవలసిన ఫో. నంబర్లు:9908032577, 8096106502, 9866148932. చిరునామా: జాతీయ చిన్న పరిశ్రమల సంస్థ - సాంకేతిక సేవల కేంద్రం, కుషాయిగూడ, ఈసీఐఎల్ పోస్ట్,హైదరాబాద్ - 500062. ఈ అవకాశాన్ని వినియోగించుకొని యువత తమ భవిష్యత్తును మెరుగుపరచుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిణి యం. రాధిక పేర్కొన్నారు.

## 'ఉత్తమ పార్లమెంటేరియన్' జైపాల్‌రెడ్డి జయంతి వేడుకలు



కొడంగల్, జనవరి 16 (మేజర్ న్యూస్): ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహిత, మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి జయంతిని సేవాలాల్ బంజార ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం కొడంగల్‌లో జైపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ సాధనలో జైపాల్‌రెడ్డి కృషి మరువలేనిదని కొనియాడారు. ఉత్తమ రాజకీయ నాయకుడిగా దేశానికి వన్నె తెచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజార ఉత్సవ కమిటీ సభ్యులు శంకర్‌నాయక్, రెడ్యానాయక్, దత్తునాయక్, సూర్యనాయక్, శంకర్‌నాయక్, దేశ్యానాయక్, సేవ్యానాయక్, సుభాష్‌నాయక్, మోతిలాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

★ నేడు బంజార భవన్ దగ్గర సమావేశం

ఫిబ్రవరి 15న నిర్వహించనున్న శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల గురించి శుక్రవారం కొడంగల్ పట్టణ శివారులోని మిషన్ భగీరథ సమీపంలోని బంజార భవన్ దగ్గర సమావేశం నిర్వహించనున్నట్లు సేవాలాల్ బంజార ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. బంజార భవన్ అభివృద్ధి, సేవాలాల్ ఉత్సవాల గురించి నిర్వహించే సమావేశానికి గిరిజన సోదరులు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణ పనులను పరిశీలించిన రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(జనవరి 16): తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మునగనూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణ పనులను గురువారం రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనుల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలలోపం లేకుండా అన్ని ఏర్పాట్లను చేపట్టాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోచారం వైకుంఠధామంలో ముళ్ళ పొదలు పిచ్చి మొక్కల తొలిగింపు పరిశీలించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 16) : పోచారం వైకుంఠ ధామంలో ముళ్ళ పొదలను, పిచ్చి మొక్కలను తొలిగించి శుభ్రం చేసే పనిని గురువారం చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పరిశీలించారు. పోచారం మున్సిపాలిటీ పరిధి పోచారం గ్రామంలోని వైకుంఠ ధామంలో పేరుక పోయిన ముళ్ళ పొదలను, పిచ్చిమొక్కతలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి జెసిబి సహాయంతో వాటిని తొలిగించి శుభ్రం చేయించే పనులు స్థానిక నాయకులు సామల బుచ్చిరెడ్డి, బద్దం జగన్ మోహన్ రెడ్డి, ఆకిటి బాల్‌రెడ్డిలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ, యంనంపేట్, నారపల్లిలో పూర్తి అయిన వైకుంఠ ధామలను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో పూర్వ విద్యార్థుల ప్రత్యేక పూజలు



బొంరాస్‌పేట్, జనవరి 16 (మేజర్‌న్యూస్): 2000-2001 అగ్గనూర్ జడ్పీహెచ్ఎస్‌లో విద్యను అభ్యసించిన పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు గురువారం కోకట్ సంగమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉద్యోగ రీత్యా ఢిల్లీ, జమ్మూ కాశ్మీర్, నేపాల్ తదితర ప్రాంతాల్లో స్థిరపడిన వారు సంక్రాంతి సందర్భంగా సొంత గ్రామాలకు రావడంతో ఆత్మీయ పలకరింపులతో ఒకే దగ్గర కలుసుకొని అప్పటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీనివాస్, నాగరాజు, నరేందర్, సూర్య దినపత్రిక బొంరాస్‌పేట్ రిపోర్టర్ శ్రీశైలం, మధుకర్, అశోక్, జగదీశ్, సుదర్శన్‌గౌడ్, రాణి, సరస్వతి, శివలీల, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడాలతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలి

**– యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 16): యువత క్రీడలతో పాటు విద్య, ఉద్యోగ, రాజకీయ, సామాజిక సేవా రంగాల్లో ముందుండాలని యువజన కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ కోరారు. క్రీడలే కాకుండ ఏ రంగంలోనైనా లక్ష్యసాధనకు పట్టుదలతో ముందుకు సాగితే విజయాలు సులువుగా దరిచేరుతాయని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల స్థాయి వాలీబాల్ పోటీలు ఏర్పాటుచేశారు. ఈ పోటీలకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 6జట్లు పాల్గొనగా ఇర్విన్ టీమ్ ప్రథమ స్థానంలో నిలువగా కలకొండ టీమ్ ద్వితీయస్థానంలో నిలిచింది. ఈ మేరకు టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ప్రథమస్థానంలో నిలిచిన ఇర్విన్ జట్టుకు స్థానిక నాయకులు పాలకూర్ల హరిగౌడ్, ద్వితీయస్థానంలో నిలిచిన కలకొండ టీమ్‌కు గాదెమోని దళపతిగౌడ్ నగదుబహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాభివృద్ధికి పెద్దపీట వేస్తూ క్రీడాకారులను ప్రోత్సహించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిభకలిగిన క్రీడాకారులందరికి విద్య, ఉద్యోగ రంగాల్లో ప్రాధాన్యతనిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇరివెంటి భూపేష్‌చారి, బిఆర్ఎస్ నాయకులు పగడాల దేవేందర్, యూత్ కాంగ్రెస్ ఇర్విన్ గ్రామకమిటి అధ్యక్షులు మామిడి శివ, స్థానిక నాయకులు రహీం, బద్ది రాజు, గాదెమోని ఆంజనేయులు, కలకొండ జడ్‌పిహెచ్ఎస్ పిఇటి శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా జరగాలి

## పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందాలి : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 16): ఇందిరమ్మ ఇండ్లు, రేషన కార్డుల మంజూరి విషయంలో లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని, నిజమైన పేదవారికి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించే విదంగా అధికారులు చర్యలు తీసుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండలంలోని హాజిపల్లి గ్రామంలో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల లబ్దిదారులను ఎంపిక చేసే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే మహిళలతో ప్రత్యేకంగా మాట్లాడారు. గ్రామంలోని పరిస్థితులు, సమస్యలపై ఆరాతీశారు. అనంతరం లబ్దిదారుల ఎంపికలో ఉన్న అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు. పార్టీలకు అతీతంగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు అందేవిదంగా పనిచేయాలన్నారు. గ్రామాల్లో ఉన్న ఇందిరమ్మ కమీటీలు బాధ్యతలో ఎలాంటి పక్షపాతం లేకుండా లబ్దిదారుల ఎంపిక జరిగే విదంగా చూడాలన్నారు. జనవరి 26 లోపు ప్రక్రియ మొత్తం పూర్తికావాలని, ఇప్పటికే గ్రామాలకు జాబితాలు వచ్చాయన్నారు. వాటిని పరిశీలించి అందులో ఎమైనా మార్పులు, చేర్పులు ఉంటే సరిచేయాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వమన్నారు. గత పదేళ్లలో పాలకులు చేసిన పాపానికి రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందన్నారు. ప్రభుత్వంపై ఆర్ధిక భారం ఉన్నప్పటికి పేదలకు అందిచే సంక్షేమ పథదకాలలో రాజీ పడబోమన్నారు. కాంగ్రెస్ హయాంలో సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగే ప్రక్రియ అని అన్నారు. హాజిపల్లి గ్రామానికి షాద్‌నగర్ నుండి అతి త్వరలో డబల్ రోడ్ నిర్మాణం జరగబోతుందని అదేవిదంగా గ్రామంలో డ్వాక్రా బిల్డింగ్, అదనపు పాఠశాల గది నిర్మాణం చేపడతామన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసువస్తే వెంటనే పరిష్కారం అయ్యే విదంగా చర్య తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, హాజిపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి శ్రీశైలం, మాజీ ఉప సర్పంచ్ సింగారం సుదర్శన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అగ్గనూరి విశ్వం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ కరుణశ్రీ, పంచాయితీ కార్యదర్శి హన్మంత్‌రెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షులు సదుల రామప్ప, సింగారం రాజు,నిరంజన్ గౌడ్, మల్లేష్ గౌడ్, బిక్షపతి, కారుకొండ రామయ్య, మల్లయ్య గౌడ్, సింగారం మల్లయ్య, నర్సింలు గౌడ్, దర్శన్‌లతో పాటు ఎంపిడివో బన్సిలాల్, గ్రామ ప్రత్యేకాధికారి, పంచాయితీ కార్యదర్శి హనుమంత్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





నవాబ్ పేట్ మేజర్ న్యూస్ (జనవరి 16)ః ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్యాధికారులను ఆదేశించారు.గురువారం నవాబ్ పేట్ మండల పర్యటనలో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో చేపడుతున్న పనులు, వట్టి మీనపల్లిలో ఇందిరమ్మ ఇండ్లు, పులుమామిడి పొలాల్లో రైతు భరోసా సర్వేలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రసవాలు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులను కేటాయించడం జరుగుతుందని ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు కూడా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపడుతున్న మరమ్మత్తులను వారం రోజుల లోపు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనులు చేపట్టే క్రమంలో నాణ్యత లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలో లైట్లు, ఫ్యాన్లు సరిపడే విధంగా అమర్చుకోవాలని ఆయన వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రి కిటికీలు, వెంటిలేటర్లకు దోమతెరల ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా భవనం పైన చెత్తాచెదారం తో పాటు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధిపరిచేందుకు నిధులను కేటాయించడం జరిగిందని ఇందులో భాగంగానే నవాబ్ పెట్ ఆసుపత్రిని ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దాలని సూచించారు. జిల్లాలోని 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అన్ని వసతులతో అభివృద్ధి పరచి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోనీ ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషంట్ వార్డులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం వట్టిమీనపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే , రైతు భరోసా సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా ను అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. కలెక్టర్ పర్యటనలో భాగంగా వట్టిమీనపల్లి అంగన్వాడి పూర్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి సామ్ మామ్ పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న భోజనం వివరాలను అడిగి తెలుసుకుని బియ్యం నాణ్యతను పరిశీలించారు. అంగన్వాడికి సరఫరా చేస్తున్న బాలామృతం , బియ్యం తదితర వాటిని ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేయాలని అంగన్వాడి టీచర్ కు కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న అంగన్వాడి పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు విధిగా పర్యటించి తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ వెంకటరవణ, తహసిల్దార్ జయరాం, ఎంపీడీవో అనురాధ, పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ రోహిత్, మీనపల్లి పంచాయతీ కార్యదర్శి గీత లు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన...

మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 16) ః తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని రంగారెడ్డి జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు మణికొండ మున్సిపల్‌లోని కమిషనర్ ప్రదీప్‌కుమార్ మేనేజర్ శ్రీధర్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఎంపిక మరియు నూతన రేషన్ కార్డుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో పథకాల అమలు ప్రవేశపెడుతుందని అన్నారు. దీనికోసం వెరిఫికేషన్ చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌లో సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# మేడ్చల్‌లో ప్రభుత్వ డయాలిసిస్ సెంటర్ ప్రారంభం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 16)ః మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గురువారం మేడ్చల్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ డయాలిసిస్ సెంటర్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. టి. రఘునాథ స్వామి, డిప్యూటీ డిఎం హెచ్వో డా. శోభ రాణి, హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా. గురు భార్గవ్, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.ఈ డయాలిసిస్ సెంటర్ ప్రారంభంతో మేడ్చల్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని ముఖ్య అతిథులు పేర్కొన్నారు.

# నేడు షాబాద్‌కు కేటీఆర్ రాక

## పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్ష



షాబాద్ మేజర్ న్యూస్ ( జనవరి శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు షాబాద్ మండల మాజీ జెడ్పిటిసి శ్రీ పట్నం అవినాష్ రెడ్డి నాయకత్వంలో, షాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద రైతు నిరసన దీక్ష కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామా రావు, మాజీ మంత్రివర్యులు, పట్లోళ్ల సబిత ఇంద్ర రెడ్డి , కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, మరియు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మాజీ ఎంపీలు, మాజీ మంత్రివర్యులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు మరియు రాష్ట్ర జిల్లా నాయకులు పోల్గనడం జరుగుతుంది. షాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు,రైతులు బీఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొననున్నారు.

# మాడ్గుల విజయడైరీలో 10వేల లీటర్ల ట్యాంకు ఏర్పాటుకు స్థల పరిశీలన





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 16): మాడ్గుల మండల కేంద్రంలోని విజయడైరీలో పాడిరైతుల ప్రయోజనార్థం 10వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంకు ఏర్పాటుకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం 30లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిందని విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి తెలిపారు. ప్రస్తుతం పాలశీతలీకరణకు సంబంధించి ఉన్న ట్యాంకు సరిపోవడం లేదని టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, ఉన్నతాధికారులకు విన్నపించడంతో ప్రభుత్వం 30లక్షల రూపాయల నిధులు మంజూరుచేయడం జరిగిందని, రెండుమూడు రోజుల్లో ట్యాంకు ఏర్పాటుపనులు ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఈమేరకు గురువారం మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి ఏర్పుల జంగయ్య, నాగిల్ల మాజీ సర్పంచ్ బొజ్జ నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్‌నేత సూధిని కొండల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులతో కలిసి విజయడైరీలో 10వేల లీటర్ల ట్యాంకు ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు నేనావత్ హరిలాల్‌నాయక్, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కాట్రావత్ సురేష్‌నాయక్, నేనావత్ బాషనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాంనుంతలలో రైతు భరోసాపై క్షేత్ర పరిశీలన



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 16): రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయనున రైతుభరోసా కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం ఆమనగల్లు మండలం రాంనుంతలలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు, ఉద్యోగులు పాల్గొని క్షేత్రస్థాయిలో పంటల వివరాలను నమోదుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాకారంలో ముఖ్య భూమిక పోషించిన ఘనత జైపాల్‌రెడ్డికే

– రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్...





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర,దేశ రాజకీయాల్లో మచ్చలేని వ్యక్తిగా, ముందు వరుసలో కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ ఎస్. జైపాల్‌రెడ్డి నిలుస్తారని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. గురువారం నెక్లెస్ రోడ్డులోగల పి.వి. మార్గ్ స్ఫూర్తి స్థల్‌ల అధికారికంగా నిర్వహించిన మాజీ కేంద్ర మంత్రి ఎస్. జైపాల్‌రెడ్డి 83వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని జైపాల్‌రెడ్డి సమాధిపై పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. పాలమూర్ జిల్లా నివాసి అయిన మహానేత జైపాల్‌రెడ్డి పేరు పెట్టాలని ఆయన కోరారు. భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పాల్గొని ప్రత్యేకంగా జైపాల్‌రెడ్డి సమాధివద్ద ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమకాలిన భారత రాజకీయాల్లో మొదటగా నిలిచే గొప్ప రాజనీతిజ్ఞుడు,ఉత్తమ పార్లమెంటరీయన్ మంచి విలువలు,నిజాయితీగల గొప్ప రాజకీయ నాయకుడు మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డిఅని ఆయన శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి సతీమణి గీతారెడ్డి,ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, కె. కేశవరావు,రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి, ఎం.ఏల్.సి.లు జీవన్‌రెడ్డి, కోదండరాం,ఏం.పి.లు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి,ఈటెల రాజేందర్,ఏమ్మెల్యేలు గడ్డం వివేక్,సుదర్శన్‌రెడ్డి,నలమాద ఉత్తమ పద్మావతి రెడ్డి,యశస్విని,జైవీర్‌రెడ్డి,కూనంనేని సాంబశివరావు, మందుల సామ్యూల్, మాజీ మంత్రి కె. జానరెడ్డి,మాజీ ఎం.పి. ఉండవల్లి అరుణ్‌కుమార్,కె.వి.పి. రాంచంద్రయ్య,డి.జి.పి.డా. జితేందర్,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మెట్రో ఎం.డి. ఎన్.వి.ఎస్.రెడ్డి,నాయకులు జైపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని జైపాల్‌రెడ్డి సమాధిమీద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు.



## ఆమనగల్లులో దివంగత సూధిని జైపాల్‌రెడ్డికి ఘన నివాళి




ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 16): ఆమనగల్లు పట్టణంలో కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహిత దివంగత సూధిని జైపాల్‌రెడ్డి 83వ జయంతి కార్యక్రమాన్నిగురువారం మాజీ జడ్‌పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్‌చౌక్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆమనగల్లు మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై జైపాల్‌రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవీర్భావంలో సూధిని జైపాల్‌రెడ్డి కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు మండ్లి రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం, కండె పాండురంగయ్య, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎం.ఎ ఖలీల్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వస్పుల మానయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, వివిధ గ్రామాల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డికి సంక్రాంతి పండుగ శుభకాంక్షలు తెలిపిన మసా నిర్మాణ సంస్థ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సౌదీ అరెబియా రియాద్‌లోని ఎం.ఏ.ఎస్.ఏ.హెచ్. నిర్మాణ సంస్థ చైర్మన్ మహ్మద్ నయీమ్,మహ్మద్ అబ్దుల్ బారిల ప్రతినిధి బృందం సంక్రాంతి పండుగ సందర్భంగా సౌదీ అరెబియాకు విచ్చేసిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికి, మర్యాద పూర్వకంగాకల్సి అతిథి మర్యాదలో భాగంగా వారికి పసందైన బోజన సదుపాయాన్ని కల్పించారు. అనంతరం మహ్మద్ నయీమ్,మహ్మద్ అబ్దుల్ బారిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మత సామరస్యానికి ప్రతీకగా నిలువడమేగాక, ,గంగా,జమున తెజిబ్ సంస్కృతి తెలంగాణ రాష్ట్ర ప్రజల్లో ఉండడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డికి సంక్రాంతి పండుగ శుభకాంక్షలు తెలియజేశారు.



కాప్రా,మేజర్ న్యూస్..హైకోర్టు జడ్జిగా నియమితులైన నందికొండ నర్సింగరావును గురువారం తెలంగాణ రజక సంఘాల సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దాపురం కమారస్వామి మార్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బర్లపాటి జయరాం,ఏపీ టూరిజం కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ లోగిడి జయ్య,రజక సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ కొన్ని సంపత్,రజక సంఘాల సమన్వయ కమిటీ ముఖ్య సలహాదారులు కోట్ల శ్రీనివాస్,మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్లపాటి అరవింద్ లు పాల్గోన్నారు.